

# నల్లగొండ జిల్లాలో డి.జెల వినియోగం పై నిషేధం

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ జిల్లా పరిధిలో ఈ నెల 14 వరకు కలెక్టర్ ఉత్తర్వుల మేరకు బహిరంగ ప్రదేశాల్లో ఉపయోగించే డిజేలతో సహా అధిక వాల్యూమ్ సౌండ్ ఎమిటింగ్ సిస్టమ్‌ల వినియోగంపై నిషేధం విధిస్తూన్నట్లు జిల్లా ఎస్పీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో డీజేలు నుంచి ఉత్పన్నమయ్యే అధిక డెసిబెల్స్ కారణంగా మానవ ఆరోగ్యం, మానసిక ఆరోగ్యంపై ప్రభావాలు పడుతున్న కారణంగా నిషేధించడం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆదిక శబ్దం కలిగించే డిజేలను వినియోగించ రాదని అన్నారు. ఈ నిషేధ ఉత్తర్వులను చట్టాన్ని ఉల్లంఘించి, ఎవరైనా వినియోగిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు.

నేటి దినపత్రిక
సూర్య 17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 04, అక్టోబర్ 2024 పేజీలు - 8



# ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

ప్రతి గ్రామానికి, అన్ని మున్సిపల్ వార్డులకు రోడ్లు, ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడం, చెరువులను కృష్ణ జలాలతో నింపడమే తన ధ్యేయమని, అప్పుడే ప్రజల రుణం తీర్చుకున్నట్లని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కోటి రూపాయల వ్యయంతో చంద్రగిరి విల్లా నుండి నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ప్రకాశం బజార్లో 75 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మటన్ మార్కెట్‌ను ప్రారంభించారు. ఏఆర్‌నగర్‌లో మన్రంపల్లి రోడ్డు నుండి ఏఆర్.నగర్ వరకు 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ పట్టణంలో 500 కోట్ల రూపాయలతో చేపట్టిన రహదారి, మురికి కాలువల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. 6 కోట్ల రూపాయల వ్యయంతో తాళ్లాయిగూడెం పిట్లంపల్లి వరకు సిసి రోడ్డు నిర్మించేందుకు టెండర్లు పిలిచామని, నెల రోజుల్లో పనులు మొదలు పెడతామని తెలిపారు. చంద్రగిరి విల్లా రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి దసరా లోపు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని, పనులు నాణ్యతగా ఉండాలని, వేగంగా చేయాలని మున్సిపల్ కమిషనర్, ఇంజనీర్లను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. చంద్రగిరి విల్లాలో తాగునీటి సమస్యను తీరుస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రెండు రోజుల్లో తాగునీటి పైప్లైనను మార్చి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నల్గొండ పట్టణంలో తాగునీటి సమస్యను తీర్చేందుకు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకున్నామని ఇందుకు 400 కోట్ల రూపాయలతో పట్టణంలో 11 లక్షల తాగునీటి సామర్థ్యం ఉన్న 15 తాగునీటి ట్యాంకులను నిర్మిస్తున్నామని, దీంతో ప్రతి ఇంటికి తాగునీరు వస్తుందని చెప్పారు. బ్రాహ్మణ వెల్లెముల, ఎస్ఎల్ బీసీలు పూర్తయితే జిల్లాలోని చెరువులను కృష్ణా నీటితో నింపవచ్చని, ఇందులో భాగంగానే బ్రాహ్మణ వెల్లెముల ద్వారా నింపేందుకు నిధులు సైతం విడుదల చేయడం జరిగిందని వెల్లడించారు. మహాత్మ గాంధీ యూనివర్సిటీ పక్కన 25 కోట్ల రూపాయల వ్యయంతో హరిత హోటల్ ను టూరిజం శాఖ ద్వారా నిర్మించనున్నట్లు తెలిపారు. ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని, 200 యూనిట్ల కన్నా తక్కువ విద్యుత్ వినియోగించే వారికి గృహ జ్యోతి పథకం కింద జీరో బిల్లులు ఇవ్వడం జరుగుతున్నదని, అంతేకాక మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే ఎల్‌పిజి గ్యాస్ కనెక్షన్ ఇస్తున్నామని వెల్లడించారు. తెలంగాణలో ఎక్కడా లేనివిధంగా కోటి రూపాయల వ్యయంతో ప్రకాశం బజార్లో మటన్ మార్కెట్ ను నిర్మించడం జరిగిందని, వ్యాపారస్తులు దీనిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ మటన్ మార్కెట్‌లో షాపులు పొందలేకపోయిన వారికి అవసరమైతే మరోచోట నిర్మించి ఇస్తామన్నారు. స్లాటర్ హౌస్ నిర్మాణానికి వెంటనే స్థలాన్ని గుర్తించాలని, ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని ఆదేశించారు. ప్రకాశం బజార్లో కొన్ని సంవత్సరాలుగా వివాదంలో ఉన్న గోల్డ్ షాపుల వివాదాన్ని 15 రోజుల్లో పరిష్కరించేందుకు మిగతా 2లో

# బయటి ధాన్యాన్ని కొనుగోలు చేయకూడదు

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి





నల్గొండ జిల్లా బ్యూరో

ఈ వానాకాలం ధాన్యం కొనుగోలులో భాగంగా ఎట్టి పరిస్థితులలో బయటి ధాన్యాన్ని కొనుగోలు చేయకూడదని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుండి నల్గొండ జిల్లాకు ధాన్యం రావడానికి వీల్లేదని అన్నారు. 2024- 25 వానకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, తీసుకోవాల్సిన చర్యలపై గురువారం అయిన ఉదయాదిత్య భవన్‌లో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం సన్నధాన్యాన్ని ప్రత్యేకంగా కొనుగోలు చేస్తున్నదని, అందువల్ల ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, ఆయా శాఖల అధికారులు ధాన్యం కొనుగోలులో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సన్న ధాన్యం, దొడ్డు ధాన్యం కలిపి కొనకూడదని, సమాధానం కొనుగోలుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సన్నధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ, ఇతర రాష్ట్రాల నుండి, ఇతర ప్రాంతాల నుండి జిల్లాకు ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున పూర్తి జాగ్రత్తగా ధాన్యం కొనుగోలు చేయాలని, బయటి ప్రాంతాల నుండి ధాన్యం రాకుండా నిఘా ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, అంతేకాకుండా జిల్లా సరిహద్దులైన వాడపల్లి, నాగార్జునసాగర్‌లలో చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలుకై ప్రత్యేకించి డిఎస్ఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఏదైనా సమస్యలకు సంబంధించి 9963407064 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని చెప్పారు. అలాగే రాష్ట్రస్థాయిలో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన కంట్రోల్ రూమ్ వివరాలను ఆయన తెలియజేస్తూ 1967 లేదా 1800-425-00333 నంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ -ఏ ధాన్యానికి 2320 రూపాయలు, సాధారణ రకానికి 2300/- రూపాయలు మద్దతు ధర ప్రకటించిందని, సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్‌ను అదనంగా ఇస్తున్నదని, రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలని, అలాగే తాలు, మట్టి పెల్లలవంటివి లేకుండా చూసుకోవాలని,ఆ విధంగా రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లలో భాగంగా, జిల్లా మార్కెటింగ్ అధికారి టార్పాలిన్లు, ధాన్యం తూర్పారబట్టే యంత్రాలు, అలాగే తేమ కొలిచే యంత్రాలను అవసరమైనన్ని ఏర్పాటు చేయాలని మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. సన్నధాన్యాన్ని గుర్తించే బాధ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులదే అని అన్నారు. వారంలో జిల్లాలో నిర్దేశించిన 375 ధాన్యం కొనుగోలు కేంద్రాలు అన్నింటిని ప్రారంభించాలని, ఈ వానాకాలం జిల్లాలో 7 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రావచ్చు అని అంచనా వేయడం జరిగిందని, అంతకుమించి ధాన్యం వచ్చిన కొనుగోలు చేసేందుకు సిద్ధం కావాలని ఆయన చెప్పారు. ధాన్యం అంచనాలపై మరోసారి వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకోవాల్సిందిగా పౌరసరఫరాలు, ఇతర శాఖల అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు తర్వాత ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, మిల్లర్లు సైతం సన్నధాన్యాన్ని మిగతా 2లో

# హుజూర్‌నగర్ అభివృద్ధిలో మరోసారి ఉత్తమ్ మార్కు

హుజుర్‌నగర్‌కు పారిశ్రామిక శిక్షణా సంస్థ మంజూరు

భవన నిర్మాణానికి 2లో

14.35 కోట్ల నిధులు విడుదల

ఐదు కోర్సులలో 216 మందికి అవకాశం

ప్రిన్సిపాల్‌తో సహా 8 పోస్టుల మంజూరు



సూర్య విలేకరులు కావలెను

సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట బ్యూరో, సూర్యాపేట, సూర్యాపేట టౌన్, ఆత్మకూర్ (ఎస్), తిరుమలగిరి, మఠంపల్లి, హుజూర్‌నగర్, కోదాడ టౌన్, కోదాడ అర్బన్, అనంతగిరి, చిలుకూరు, మోతె మండలాల్లో విలేకరులుగా పనిచేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు

దోసపాటి సత్యనారాయణ

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

# గుంటి శ్రీనివాస్‌ను పరామర్శించిన కల్లూరి రామచంద్రారెడ్డి



రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలం కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి (చదువు) కమలమ్మ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొల్లా కొండల్ రెడ్డి, మీస మల్లయ్య, కాకల్లా రామచంద్రం, చెట్కూరి అంజయ్య, గుల్లన తిరుమలేష్, మీసా వెంకటేష్ (ఈటీవీ), పారిశ్రామికవేత్త చెల్మెడి వెంకటేష్ పాల్గొన్నారు.

### కే.వి.కే - గడ్డిపల్లిలో ప్రకృతి వ్యవసాయం పై

# రైతులకు, యువతకి శిక్షణ ప్రారంభం



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : కృషి విజ్ఞాన కేంద్రం, ప్రకృతి వ్యవసాయం పై ఐదు రోజుల వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికీ ముఖ్య అతిథులుగా సుకుమార్, మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గడ్డిపల్లి హాజరయ్యారు. మాట్లాడుతూ సమగ్ర ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటించాలని రైతుల ఆదాయం రెట్టింపు చేసే పంటలను ఎంచుకోవాలని సూచించారు. రసాయన ఎరువులు వాడటం ద్వారా భూమి కలుషితం అవుతుందని, ప్రకృతి వ్యవసాయాన్ని చేయాలన్నారు. ఎస్బిఐ బ్యాంక్ శాఖ పరంగా ఇతర సబ్సిడీలు, లోన్స్ రైతులు, యువతకు ఉపయోగించుకోవాలని వారికి సాయంగా ఉంటామని తెలిపారు. డి.నరేష్, సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇన్చార్జి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో లాభాలు, కే.వి.కే నందు జరిగే వివిధ శిక్షణా కార్యక్రమాల, ఉత్పత్తుల గురించి వివరించడం జరిగింది. అనంతరము కృషి విజ్ఞాన కేంద్రంలోని వివిధ ప్రదర్శన క్షేత్రలైన వర్మీ కంపోస్ట్ తయారీ, జీవన ఎరువులు, తేనెటీగల పెంపకం, అజోల్లా, బత్తాయి, మామిడి నర్సరీ మరియు హరిత గృహాలలో కూరగాయల నారు పెంపకం, కోడి పిల్లల పెంపకం, ఫిష్ కల్చర్ మొదలైనవి సందర్శించారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే శాస్త్రవేత్తలు డి.నరేష్, ఎ.కిరణ్, సి.హేచ్.నరేష్, డా//టి.మాధురీ, ఎన్.సుగంధి కే.వి.కే సిబ్బంది, 45 మంది శిక్షణ కొరకు వచ్చిన యువకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ మున్సిపల్ చైర్మన్‌గా చెవుగోని రజిత శ్రీనివాస్ గౌడ్



నకిరేకల్, మేజర్‌న్యూస్ : నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికను ఇంచార్జ్ ఆర్డీవో శ్రీదేవి సమక్షంలో 17 మంది కౌన్సిలర్లు 9వ వార్డు కౌన్సిలర్ చెవుగోని రజిత శ్రీనివాస్‌ని చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్ ఎన్నికను ఆర్డిఓ అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# లాభసాటి పశుపోషణకు పశువులు పాడిలో లేదా సూడిలో ఉండాలి

### జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి డా. దామచర్ల శ్రీనివాసరావు




కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలలో గురువారంఉచిత పశు ఫలదీకరణ శిబిరాన్ని జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులు ఈనిన నెలరోజుల నుండి 90 రోజుల లోపు సూడి మోయాలని, అలాగే తొలిపడ్డలు మూడు సంవత్సరాలకే చూలు నిలవాలని లేకపోతే మేత ఖర్చు అధికమై రైతులకు పశువులు భారమవుతాయని సూచించారు. ఎదలో ఉన్న ఒక గేదెకు స్వయంగా కృత్రిమ గర్భధారణ చేశారు. ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా పి.పెంటయ్య మాట్లాడుతూ 116 పశువులకి గర్భకోశ పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ శిబిరంలో సూర్యాపేట కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ డా బి.వెంకన్న, చిలుకూరు, కోదాడ, కట్టకొమ్ముగూడెం పశువైద్యులు డా వీరారెడ్డి, డా మధు డా శ్రీనివాస్, డా ప్రశాంత్ డా. వినయ్ పశువైద్యులు సిబ్బంది సాయికృష్ణ, ఖాన్ రాజు ప్రశాంత్, చంద్రకళ, కిరణ్ గోపాలమిత్రలు సాగర్, వెంకటేశ్వర్లు, నజీర్ ఇంటాస్, ఎలాంకో, వెట్ ఇండియా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ అభివృద్ధిలో మరోసారి ఉత్తమ్ మార్కు

కోదాడ, మేజర్‌న్యూస్ : హుజుర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి పై మరోమారు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివృద్ధి మార్క్ చూపించారు. ఎంతో కాలం నుండి డిమాండ్‌లో ఉన్న పారిశ్రామిక శిక్షణా సంస్థ(ఐ.టి.ఐ)ని మంజూరు చేయించడంతో పాటు శాశ్వత భవన నిర్మాణానికి స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి 14.35 కోట్లు నిధులను విడుదల చేయించారు. ఈ మేరకు గురువారం సచివాలయం నుండి ప్రకటన వెలబడింది. ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్స్ మెన్, డీజిల్ మెకానిక్‌లతో పాటు వెల్డర్ కోర్సులలో శిక్షణ నిమిత్తం ప్రారంభిస్తున్న ఈ నూతన ఐటిఐతో ఈ ప్రాంత నిరుద్యోగులకు ప్రయోజనకారిగా మారనుంది. మొత్తం ఐదు కోర్సులలో 216 విద్యార్థులతో ప్రారంభం కానున్న ఈఐటిఐకి ప్రిన్సిపాల్‌తో సహా 8 పోస్టులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఒప్పించి మంజూరు చేయించారు. గతంలో తాను మంజూరు చేయించిన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ సమీపంలో రామస్వామి గుట్ట వద్ద కొత్తగా మంజూరు అయిన పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐ.టి.ఐ)నీ నెలకొల్ప నున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దీంతో నియోకంలోని మేధావులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

# బయటి ధాన్యాన్ని కొనుగోలు చేయకూడదు

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేకంగా మిల్లింగు చేయాలని, అలాగే సన్నధాన్యంలో వెరైటీల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఒక లారీని అనుసంధానం చేయాలని, అవసరమైతే మరిన్ని లారీలు పంపించే విధంగా ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు సందర్భంగా ఎట్టి పరిస్థితిలో ఉప కేంద్రాలను ప్రారంభించవద్దని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ శాఖ అధికారి ఛాయాదేవి, ఎఫ్సీఐ అధికారులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా బొట్టు గూడా హైస్కూల్‌ను 3 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నామని, దీన్ని డిసెంబర్లో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేదలందరికీ ఇండ్లు ఇచ్చేందుకు 50 ఎకరాల స్థలాన్ని చూడడం జరిగిందని, 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని, జిల్లాలో గ్రామానికి రహదారితో పాటు, మున్సిపల్ పట్టణాలలో అన్ని వార్డులకు రోడ్లు, ఇల్లు లేని పేదలకు ఇల్లు ఇవ్వడం, చెరువులను కృష్ణ జలాలతో నింపి ప్రజల రుణం తీర్చుకుంటానని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. అనంతరం మంత్రి మాన్యం చెలక అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అంతేకాక జైలుఖానా చౌరస్తాను పరిశీలించి, జంక్షన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని, జంక్షన్ విస్తరణతో పాటు, జంక్షన్‌ను అందంగా తీర్చిదిద్దాలని, అంతేకాక యాక్సిడెంట్లు కాకుండా నిరోధించేందుకు జైలు కాంపౌండ్. వాల్‌ను కొద్దీ భాగం తొలగించాలని సూచించారు. ఆదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆర్అండ్ బిఎస్ఈ సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, ఆయా వార్డు కౌన్సిలర్లు ఉన్నారు.

# ఢిల్లీ రైతు ఉద్యమంలో అమరులకు నివాళి



కోదాడ, మేజర్‌న్యూస్ : సంయుక్తా కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో 2021లో ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమంలో అమరులైన వారికి కోదాడ రైతు సంఘాల ఆధ్వర్యంలో గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ కే యం జిల్లా కన్వీనర్ దొడ్డ వెంకటయ్య పాల్గొని మాట్లాడుతూ 2021 వ సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో లకింపూర్ కేర్‌లో రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై కారుతో తొక్కించి కాల్పులు జరిపి ఏడుగురు రైతులు ఒక జర్నలిస్టు మృతికి కారణమైన, నాటి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కుమారుడిని కఠినంగా శిక్షించాలని, ఆ ఘటనలో చనిపోయిన వారికి అలాగే ఢిల్లీ రైతాంగ పోరాటంలో చనిపోయిన 750 మంది రైతు అమరవీరులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల శ్రీను, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వి నరసింహ రావు, సిఐటియు టౌన్ కార్యదర్శి ముత్యాలు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు ప్రసాదు, కామల్ల రవి, దాసరి శ్రీను, గోపి, నరేష్, చరణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీలో మొదటి ర్యాంక్ సాధించిన నరేందర్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన గొర్ల నరేందర్ ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో ఫిజికల్ సైన్స్ విభాగంలో 76.93 మార్కులతో జిల్లా మొదటి ర్యాంకు లో నిలిచాడు. తమ గ్రామానికి చెందిన వ్యక్తి జిల్లా టాపర్‌గా నిలిచి ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో గ్రామస్తులు, నరేందర్ కుటుంబ సభ్యులు అతనిని అభినందించారు.

# గ్రీన్ గార్డెన్ ధాబాలో అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి



దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ డిండి రోడ్డులో ఉన్న గ్రీన్ గార్డెన్ దాబాలో అనుమానస్పదంగా మృతదేహాన్ని చూసి నిర్వాహకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు పోలీసులు ఇన్వెస్టిగేషన్ చేయగా అంకూరి బుచ్చయ్య కొంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గ్రీన్‌గార్డెన్ దాబా నిర్వాహకులు తెలిపారు. గత నాలుగు సంవత్సరాల నుండి మా ధాబాలోనే పని ఇస్తున్నాడు అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా దాబాను మూసివేసాం గురువారం ఉదయం దాబా నిర్వాహకులు దాబా ను యధావిదంగా తెరవగా దాబాలో మృతదేహం కనిపించగానే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం కొరకు తరలించారు మరింత సమాచారం తెలియాల్సిందన్నారు.

# న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టాలు అమలు చేయాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : హైదరాబాదులో సిటీ సివిల్ న్యాయవాది షేక్ కలీం పై ఒక కేసులో ప్రత్యర్థులుగా వున్న వారు గత నెల 29వ తేదీన దాడికి పాల్పడ్డారు. దీనికి నిరసనగా గురువారం కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి, కోర్టు ఆవరణలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భారసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.ఆర్.కె మూర్తి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని, దాడులను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను అమలు చేయాలన డిమాండ్ చేశారు. ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడులకు పాల్పడే వ్యక్తులపై ప్రభుత్వాలే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, సీనియర్ న్యాయవాదులు తమ్మినేని హనుమంత రావు, కాకర్ల వెంకటేశ్వర రావు, పాలేటి నాగేశ్వరరావు,రంజాన్ బాషా, సిలివేరు వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, శ్రీదేవి, ఉయ్యాల నరసయ్య, పలువురు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# నేలకొరిగిన నిమ్మ చెట్లు రాలిన కాయలతో లక్ష నష్టం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మండలంలోని దాచారం గ్రామానికి చెందిన అండెం చిన్న పిచ్చిరెడ్డి రైతు యొక్క 5 ఎకరాలలో గల నిమ్మ తోట బుధవారం సాయంత్రం ఈదురుగాలుతో కూడిన వర్షానికి కూకట్ వేళ్లతో సహా నేలకు వరిగి నిమ్మకాయలు నేల రాలినట్లు బాధిత రైతు తెలిపారు. సుమారుగా 500 చెట్లు ఉండగా అందులో 20 చెట్లు పూర్తిగా నేలకు ఒరిగినట్లు, మిగతా చెట్లకు కాయలు రాలినట్లు సుమారుగా లక్ష ఆస్తి నష్టం జరిగిందని రైతు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.



# కిట్స్‌లో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనే అంశంపై వర్క్ షాప్



కోదాడ, మేజర్‌న్యూస్ : కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బీటెక్ థర్డ్ ఇయర్ సి ఎస్ సి విద్యార్థినులకు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనే అంశంపై వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కు రిసోర్స్ పర్సన్‌గా బి సాయి సాధువు పాల్గొని విద్యార్థులకు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ప్రాముఖ్యతను వివరిస్తూ భవిష్యత్తులో ఈ టెక్నాలజీ మన జీవితంలో ఒక ముఖ్యమైన భాగం కానుంది అన్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వచ్చిన తర్వాత మానవ జీవిత విధానంలో ఎన్నో మార్పులు చెందాయని విద్యార్థులకు వివరించారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఎలా నేర్చుకోవాలో మూడు రోజులపాటు విద్యార్థులకు వర్క్ షాపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.గాంధీ, సిఎస్సి హెచ్వోడి స్రవంతి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష్మయ్యకు గురు రత్న పురస్కారం




మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఆర్కే కళ సంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక సంతోష్ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్ తోట లక్ష్మయ్యకు బెస్ట్ టీచర్ గా ఎంపిక చేసి గురు రత్న పురస్కారం అందజేసినట్లు ఫౌండర్ లయన్ డాక్టర్ రంజిత్ ఒక ప్రకటనలో తెలిపారు. సినీ యాక్టర్ మా సభ్యులు శ్రీనివాసులు, ప్రొడ్యూసర్, మన ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు డాక్టర్ రాజేందర్, రిటైర్డ్ లెక్చరర్ ఆంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్



భువనగిరి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ 2024 ఫలితాలు విడుదలైన సందర్భంగా భువనగిరి పట్టణంలోని వెన్నెల కళాశాలలో ఏర్పాటు చేసిన ఆయా పోస్టులకు సంబంధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను గురువారం జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే సందర్శించి పరిశీలించారు. వెన్నెల కళాశాలలో జరుగుతున్న అభ్యర్థుల సర్టిఫికెట్స్ పరిశీలన అక్టోబర్ 5వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇప్పటివరకు మన జిల్లాకు సంబంధించి 629 అభ్యర్థులకు గాను 194 అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి అయినట్లు కలెక్టర్ తెలిపారు. కమిటీల ద్వారా ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ ద్వారా సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి సత్యనారాయణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రావిపహాడ్ గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే



పాలకవీడు, మేజర్‌న్యూస్ : మండలంలోని రావిపహాడ్ గ్రామాన్ని ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి రావిపహాడ్ గ్రామంలో ఇంటింటికీ తిరిగి కుటుంబాల డిజిటల్ కార్డ్ కోసం సర్వే ప్రారంభించిన హుజుర్నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యన్ వి సుబ్బారావు వ్యవసాయ మార్కెట్ కమిటి అధ్యక్షులు బెల్లంకొండ విజయలక్ష్మి నర్సింహారావు మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ బెట్ట తండా మాజీ సర్పంచ్ మోతిలాల్, గడ్డం సైదులు, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఉత్సవాలు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై పట్టణంలో చెన్నై తెలంగాణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ బతుకమ్మ సంబరాలకు ముఖ్యఅతిథిగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అక్కడి దేవాదాయ శాఖ మంత్రి శేఖర్ బాబుతో కలిసి హాజరైనారు. ఈ సందర్భంగా చెన్నై పట్టణములోని తెలంగాణ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ మీరు ఇక్కడ ఉన్నంతవరకు తెలంగాణ బతుకమ్మ ను ఆడాల్సిందే, తెలంగాణ సంస్కృతిని కాపాడాల్సిందేనని సూచించినారు. ప్రభుత్వం తరపున నేను ఇదివరకు రెండుసార్లు వచ్చి సహాయ చేయడం జరిగిందని అదేవిధంగా ఈసారి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో మాట్లాడి సహాయం చేస్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్, పానుగంటి నరసింహారెడ్డి, అడ్డగూడూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగయ్య యాదవ్, ముదిరాజ్ సంఘం నాయకులు బుంగపట్ల యాకయ్య, మందుల బాను కుమార్, చెన్నై తెలంగాణ బతుకమ్మ సంబరాల కమిటీ అధ్యక్షులు పరశురాములు, శ్రీనివాస్, గిరి ముదిరాజ్, ఎస్.కె.షఫీ, సిహెచ్ నరసింహ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

***గుండాల :*** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆయా శాఖల అధికారులు ఈజీఎస్ తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది కార్యాలయ ఆవరణలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముందు ఎంపీడీవో ఏ దేవిక పసుపు కుంకుమలతో గౌరమ్మ తల్లికి పూజలు నిర్వహించి బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభించారు. తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా జరుపు ఉన్నటువంటి తెలంగాణ సాంప్రదాయ బతుకమ్మ పండుగ రెండవరోజు ఇందులో భాగంగా తాసిల్దార్ జల కుమారి డిప్యూటీ తాసిల్దార్ నీలిమ ఆర్ డబ్ల్యు ఎస్ డి ఎమ్మార్ఐ అనసూర్య ఐసిడిఎస్ సూపర్వైజర్లు యాకూబ్ పాషా బేగం షమీంబి ఈజీఎస్ సిబ్బందితోపాటు గుండాల ఎస్సీ కాలనీకి చెందిన కోలాట బృందం ఆడి పాడి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో కనువిందు చేశారు.



సూర్య



# కొండమల్లేపల్లి నూతన ఎంపిడిఓగా బాలరాజురెడ్డి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల నూతన ఎంపిడిఓగా బాల రాజు రెడ్డి నియామకమయ్యారు. ఇప్పటివరకు ఎంపీడీవోగా పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లిన రాంరెడ్డిని ఎంపీడీవో కార్యాలయంలో కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఎంపిఓ సివిఎన్ రావు, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, కొండమల్లేపల్లి మండల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దామరచర్ల, మేజర్‌న్యూస్ : తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో



చదువుతున్నటువంటి విద్యార్థులకు రెగులర్‌గా జరిగే గ్రూపులు కాకుండా కేంద్ర ప్రభుత్వం అంది చేటువంటి వృత్తి విద్య కోర్సులు కూడా మోడల్ స్కూల్‌లో ఉండడం గమనార్హం అందులో భాగంగా హెల్త్ కేర్, బ్యూటీ కేర్ కోర్సులు ఉండడం జరిగింది. వాటిలో భాగంగా మోడల్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభాను చోటుకొనుటకు వారికి దగ్గరలో ఉన్నటువంటి బ్యూటీ పార్లర్ లో వారి వృత్తి కోర్సులు నేర్చుకోవడంలో ముందుకు వెళ్తున్నారా లేక వారి యొక్క ప్రాముఖ్యతలో చాటుకుంటున్నారు. అక్కడ హాస్పిటల్ సిబ్బంది, వైద్య అధికారి డాక్టర్ అజార్ పిల్లలతో మముకమై వారికి ప్రధమ చికిత్సనులో మెలుకోవలను తెలియజేస్తూ వారికి దగ్గర ఉండి అన్ని నేర్పిస్తున్నారు.

# మృతుల కుటుంబాల పరామర్శ

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన పలు మృతుల కుటుంబాలను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశాను సారం మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన పాల్వాయి సుధాకర్, పాల్వాయి సోమయ్యల కుటుంబాలకు గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం గ్రామానికి చెందిన మిర్యాల రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె మృతదేహంపై పుష్ప గుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కుంట్ల చంద్రా రెడ్డి, నాయకులు కుంట్ల బుచ్చిరెడ్డి, పవన్ రెడ్డి ఎనగందుల సోమయ్య పాల్వాయి పరశురాములు, సూరయ్య, శ్రీను, లింగయ్య, పవన్, రాములు పాల్గొన్నారు.



# ఆలయ నూతన కమిటీ ఎన్నిక



నూతనకల్, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ పార్వతి సమేత శంబు లింగేశ్వర స్వామి ఆలయ కమిటీని గురువారం ఆలయ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా చురుకంటి చంద్రారెడ్డి, వైస్ చైర్మన్‌గా బత్తిని లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి అంజయ్య, కార్యదర్శిగా కొమిరెల్లి విటల్ రెడ్డి, కార్యదర్శులు రాజలింగం, జక్కుల ఉప్పలయ్యలతోపాటు కార్యవర్గ సభ్యులుగా తీగల గిరిధర్ రెడ్డి, యాస ముత్తారెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి, అనంతుల వెంకన్న, ఇమ్మిరెడ్డి లింగారెడ్డి, కాప రవికుమార్, శ్రీనివాసరెడ్డి, సాగర్, దేవిరెడ్డి నర్సిరెడ్డిలు ఎన్నికయ్యారు.

# నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన కునోజు ఉప్పలచారి ఇటీవల మృతి చెందారు. బుధవారం ఉప్పలచారి దశదిన కర్మకు శ్రీ మాతృ సేవా సమితి ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ మాతృ సేవాసమితి అధ్యక్షులు మాజీ వార్డు సభ్యులు తలారి మల్లేష్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబంలో ఎవరైన మరణిస్తే వారి కుటుంబానికి మాతృ సేవా సమితి సహకారంతో 50 కేజీల బియ్యం అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, చింతల మహిపాల్ రెడ్డి, జంగయ్య, కంటే మహేష్, అనిల్, టంగుటూరి గణేష్, టంగుటూరి శివ, కాశి విశ్వనాథ్‌చారి, జిల్కపల్లి అశోక్, నకిర్త శ్రీనివాస్, అరిగి లింగం శ్రీరామ్ భాస్కర్, చింతల సురేందర్, ఉప్పల వెంకటేష్, సుర్వి భాస్కర్, నోముల శ్రీరాములు, చెరుకు ఎల్లేష్ గౌడ్, స్వామి, బురుగుపల్లి వెంకటేష్, చిలుగు రాజు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ కాలు ఏర్పాటుకు సహకారం అందజేస్తా

## ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత సామాజిక సేవలో ముందున్న ఎలిమినేటి జంగారెడ్డి మండల కేంద్రానికి చెందిన జోర్క వెంకటేశం ఇటీవల అనారోగ్యంతో రక్తం గడ్డకట్టి ఇన్ఫెక్షన్ రావడం వల్ల ఒక కాలు తీసివేశారు గురువారం బాధ్ధతుని ఇంటికి వెళ్లి పరామర్శించి అనంతరం సంబంధించిన వైద్యులకు ఫోన్ చేసి మాట్లాడి బాధితుడికి మనోధైర్యాన్ని చెప్పి కృత్రిమ కాలు ఏర్పాటుకు అయ్యే ఖర్చులను ఏర్పాటు చేస్తానని అంతేకాకుండా జీవన ఉపాధికి సహకరిస్తానని ఆయన తెలిపారు అదేవిధంగా కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి విక్రమ్ గన్నేబోయిన నరసింహ ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిమరిగూడెంకు కల్వర్టును నిర్మిస్తాం



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామ పరిధిలోని భీమరి గూడెంకు కల్వర్టును నిర్మిస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం మెమరిగూడెం గ్రామస్తులు గ్రామం నుండి పీర్లపల్లికి వెళ్లడానికి ఏకైక మార్గంలో కాలువ నీళ్లు రావడంతో అట్టి కాల్వను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు కల్వర్టు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అట్టి విషయాన్ని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని నేడు అట్టి కాల్వను సందర్శించామని అతి త్వరలో కల్వర్టు నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చినట్టు తెలిపారు. అనంతరం పీర్లపల్లి గ్రామ శివారులో ఉన్న మల్లన్న సాగర్ నుండి వచ్చే నీటి కెనాల్‌ను సందర్శించారు సంగ్య తండా నుండి వెంకటాపూర్ గ్రామ సమీపంలో ఉన్న తోకచెరువులోకి నీటిని పంపించేందుకు జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, తహసిల్దార్ దేశ్యనాయక్, భీమరిగుడెం ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గోకారం చెరువును మినీ రిజర్వాయర్‌గా చేసి

# గోదావరి జలాలతో నింపాలి

## ఎండీ జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి




వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన రామసముద్రం చెరువును మినీ రిజర్వేయర్ గా చేసి గోదావరి జలాలతో నింపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. బుధవారం గోకారం సిపిఎం 14వ మహాసభ సిర్పంగి శ్రీరాములు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఎండి జహంగీర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గోకారం గ్రామంలో ఉన్న చెరువు ధ్వారా నార్కట్‌పల్లి వరకు సాగునీరు అందించడానికి ఉపయోగపడుతున్న పరిస్థితి ఉన్నది. కానీ చెరువు లోతు తగ్గిపోవడం వలన నీటి సామర్థ్యం తగ్గి కింది గ్రామాలకు సంబంధించిన రైతులకు సాగు నీరు అందే విషయంలో ఇబ్బంది జరుగుతుందని వారు అన్నారు. అదేవిధంగా ధర్మారెడ్డి పల్లి కత్వా నుండి గోకారం చెరువు వరకు ఉన్నటువంటి తూములకు డోర్లు లేకపోవడం వల్ల, మధ్య మధ్యలో ఉన్నటువంటి కల్వర్టులు కూలిపోవడం వలన నీరు సాఫీగా రావడానికి అంతరాయం ఏర్పడుతుందని వెంటనే ధర్మారెడ్డి పెల్లి నుండి గోకారం చెరువు వరకు కాల్వకు సంబంధించిన తుమ్ డోర్లు, కల్వర్టుల నిర్మాణం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక్కడి ప్రాంతానికి సంబంధించిన రైతంగం పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. మూసి నీటిని ఉపయోగిస్తున్న పరిస్థితి ఉంది. కానీ ఆ మూసి నీరు పూర్తిగా కలుషితం కావడం వల్ల దాంతో పండించినటువంటి పంట తినడం వల్ల ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తింటున్నాయని పక్కనే వెళుతున్నటువంటి గోదావరి జలాలను గోకారం చెరువులోకి నింపి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సిపిఎం మండల నాయకులు తుర్కపల్లి సురేందర్, కవీడే సురేష్ పబ్బు నారాయణ, నారీ జంగయ్య నారి రామస్వామి, పబ్బు యాదగిరి దేశపాక బాబు, రావుల ఈశ్వరయ్య గంజి శ్రీనివాస్, తొర్పునూరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# లాటరీ ద్వారా వచ్చిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే ఇవ్వాలి

## దండేంపల్లి సత్తయ్య



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లాటరీ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే స్వాధీనపరచాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి మాన్యం చెల్క సీపీఎం శాఖ మహాసభ జరిగింది ముఖ్య అతిథిగా హాజరైన సలీమ్ మాట్లాడుతూ 2017లో రాష్ట్ర ప్రభుత్వం నల్లగొండ పట్టణానికి 552 ఇండ్లు నిర్మాణం చేపట్టారని వారు తెలిపారు. డ్రైనేజీ విద్యుత్తు మంచినీటి సదుపాయం అంతర్గత రోడ్ల నిర్మాణం లేకపోవడంతో లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేసినప్పటికీ స్వాధీనం చేయడంలో విఫలమయిందని ఆరోపించారు. నిర్మాణం అసంపూర్తిగా ఉండడం వలన శిథిలావస్థకు చేరి ప్రజాధనం దుర్యోగం అవుతుందని అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించి విచారణ చేసి అర్హత కలిగిన పేదలను గుర్తించి వారిలో నుండి లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. అట్టి లబ్ధిదారులకు ప్రభుత్వం వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. లేనియెడల లబ్ధిదారులతో కలిసి ఆక్రమించుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి కుటుంబానికి 120 గజాల స్థలం ఇచ్చి కేంద్రం ఐదు లక్షలు,రాష్ట్రం ఐదు లక్షలు నిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాసభ ప్రారంభానికి ముందు సిపిఎం అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరికి పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ బట్టాచార్యకి, సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు పెన్నా అనంతరామ శర్మ, అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా సీతా వెంకటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, ఎస్.కె.లతీఫ్, యం.డి.సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన

## ఎస్ఐ ఐలయ్య





నాగారం, మేజర్‌న్యూస్ : ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు గురువారం నాగారం ఎస్సై అవిలయ్య మండల కేంద్రంలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్బంగా ఎస్సై అవిలయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై,సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురికాకుండా బ్యాంక్ ఖాతా,ఏ టి యం కార్డ్ వివరాలు ఆన్‌లైన్‌లో వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కుసమాచారం ఇవ్వాలని తెలిపినారు వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు,సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు.వ్యక్తిగత ఫోటోలను డిపీలుగా పెట్టుకోవద్దని, యువత చెడు వ్యసనాల బారిన పడొద్దన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దని ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించొద్దు అని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక,పాటలతో ప్రోగ్రాం చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీనివాస్ హెూంగార్డ్ లింగయ్య, వీరు నాయక్, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, క్రిష్ణ,చారి,నాగార్జున యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మూసి సుందరీకరణ పేరుతో

# పేదల బ్రతుకులను బజారుపాలు చేయొద్దు

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : మూసి సుందరీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పేదల బతుకులు ఆగం చేయొద్దని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మునుగోడు కేంద్రంలోని మండల కమిటీ సమావేశం సిపిఎం కార్యాలయంలో వేముల లింగస్వామి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మూసి సుందరీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు పేద మధ్యతరగతి ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయని అవేదన వ్యక్తం చేశారు. మూసి రివర్ బెడ్ ప్రాంతంలో ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్న ప్రజలపై పోలీసులు అధికారులు దౌర్జన్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం హడావుడిగా నిర్ణయాలు తీసుకునే ముందు అఖిలపక్ష పార్టీలు ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాల మేధావులతో చర్చించాలని అలా చర్చించకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని వారిపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం, మండల కార్యదర్శి మిర్యాల భరత్, మండల కమిటీ సభ్యులు వరికుప్పుల ముత్యాలు, యాతరాణి శ్రీను,సాగర్ల మల్లేశ్, శివర్ల వీరమల్లు, వడ్లమూడి హన్మయ్య, యాట యాదయ్య, కొంక రాజయ్య,బోల్ల ఎట్టయ్య,ఒంటెపాక అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజు వేడుకలకు హాజరైన సిరిగిరెడ్డి మల్లారెడ్డి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని నిదానపల్లి గ్రామానికి చెందిన కొండ శేఖర్ గౌడ్ మనవడి మొదటి పుట్టినరోజు వేడుకలకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు



సిరిగిరెడ్డి మల్లారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు గుత్తా నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, కాంగ్రెస్ నాయకులు గోదాసు పృథ్వీ రాజ్, ఎండి రేహాన్, ఎండి జమీర్ధోన్, గ్రామయువ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో అంబుజా సిమెంట్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ

# అఖిలపక్ష పార్టీల ఏకగ్రీవ తీర్మానం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేటలో ఏర్పాటు చేయనున్న ఆదాని అంబుజా కాలుష్య పరిశ్రమకు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పరిశ్రమల నిర్మిస్తే ఉపేక్షించేది లేదని, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి మల్లారెడ్డి, టిఆర్ఎస్ మండల కార్యదర్శి పోచబోయిన మల్లేశం, బిజెపి మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూర్ నరసింహ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వివేకానంద పాఠశాలలో అఖిలపక్షాల రౌండ్ టేబుల్ సమావేశం జల్లెల పెంటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్షాల పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ రామన్నపేట ప్రాంత గ్రామాలను పర్యావరణాన్ని ప్రజారోగ్యాన్ని ధ్వంసం చేసే ఆదాని అంబుజా సిమెంటు పరిశ్రమను గ్రామాల్లో ప్రజలు ప్రతిఘటించాలని, ఇప్పటికే మూసి కాలుష్యంతో ప్రజారోగ్యం దెబ్బతింటున్న తరుణంలో సిమెంటు పరిశ్రమ ఏర్పాటు చేయడంతో భవిష్యత్తు అంధకారంగా మారుతుందని పర్యావరణం ధ్వంసం అవుతుందని, వారు తెలిపారు. పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఆలోచన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. డ్రై పోర్ట్ ఏర్పాటు చేస్తామని, రైతులను నమ్మించి ఇప్పుడు కాలుష్య పరిశ్రమను ఏర్పాటు చేయడం సరికాదని, వారు అన్నారు. 23న జరిగే ప్రజాభిప్రాయ సేకరణని రాజకీయాలకతీతంగా అన్నిపక్షాలు ,విద్యావంతులు మేధావులు, గ్రామాల ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. పరిశ్రమను వ్యతిరేకిస్తూ వివిధ పార్టీల నాయకులు దశలవారీగా ఉద్యమ కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, టిడిపి నాయకులు ఫజల్, బీఎస్పీ నాయకులు గూని రాజు, డి.ఎస్.పి నాయకులు నకరికంటి నరేందర్, మాజీ సర్పంచి గోదాసు శిరీష పృధ్వి, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అఖిలపక్షాల నాయకులు, జమీరుద్దీన్ అప్పం లక్ష్మీనర్సు, మేడి రవిచంద్ర, మామిడి వెంకటరెడ్డి, కందుల హనుమంతు, ఎండి రెహాన్, పోచబోయిన మల్లేశం, పున్న వెంకటేశం, బాలరాజు, భాస్కర్, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో మండలలోని వివిధ గ్రామాల్లో దుర్గా దేవీ నవరాత్రి ఉత్సవాలు నేటితో ప్రారంభమైనాయి. దుర్గాదేవి బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చి తొలి పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజే శారు. మొదటి రోజు బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శనమివ్వగా రెండవ రోజు నుండి ప్రతి రోజూ ఒక్కో అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తూ నవరాత్రి ఉత్సవాలు ముగియనున్నాయి. మండలంలోని నీర్మెంల గ్రామంలో ఈ నవరాత్రి ఉత్సవాలకి విగ్రహ ధాత ముత్యాల పెద్ద సాయిలు రాములమ్మ, చాడ వెంకటేష్ శోభ కుటుంబ సభ్యులు తొలిరోజు పూజ కార్యక్రమాలు నిర్వహించగా యూత్ సభ్యులు, భవానీలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



భువనగిరి, మేజర్‌న్యూస్ : స్థానిక జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సూర్య నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఇందులో భాగంగా విద్యార్థినిలు ప్రతి తరగతి నుండి బతుకమ్మను పేర్చి సాంప్రదాయ దుస్తులతో బతుకమ్మ ఆడి సంస్కృతి సంప్రదాయాలను కనబరిచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ, టెక్నా లజీ పెరుగుతున్నకొద్దీ కూడా విద్యతోపాటు సంప్రదాయాలను పాటించడం తెలుగు ప్రజల గొప్పతనం అని ప్రపంచవ్యాప్తంగా కూడా బతుకమ్మకు మంచి ఆదరణ ఉందని, భవిష్యత్తు తరాలకు కూడా ఇట్టి సంప్రదాయాలను అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేస్తూ బతుకమ్మ సెలక్షన్లను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఈ మణిపాల్ రెడ్డి, మహిళా అధ్యాపకులు సుధ, సవిత, శ్రావణి, సోనీ, జ్యోతి, శ్రీశ పాల్గొన్నారు.

**బీబీనగర్ :** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని



స్త్రీశిశు సంక్షేమ స్థాయి సంఘం జిల్లా చైర్మన్,మాజీ జెడ్పిటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి అన్నారు. బుధవారం ఎంగిలి పూవ్వు బతుకమ్మ సందర్భంగా మండలకేంద్రంలోని ఆమె నివాసం వద్ద ఆడపడుచులతో బతుకమ్మ సంబరాల్లో పాల్గొని బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత దేశంలోనే అరుదైన పడగ బతుకమ్మ అని అన్నారు. ప్రకృతిని, పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండగా ప్రపంచ సంస్కృతి, సంప్రదాయాల్లోనే ప్రత్యేకతను చాటుకుందన్నారు. ఎంగిలి పువ్వుతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మను ఆడపడుచులు అనందగా, సంతోషంగా జరుపుకోవాలని ప్రణీ తపింగల్ రెడ్డి అన్నారు.

# సౌండ్ సిస్టం బాక్సులు అందజేసిన గుర్రం లక్ష్మారెడ్డి

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సౌండ్ బాక్సులను గురువారం మాజీ ఎంపిటిసి నోముల మల్లేష్ యాదవ్ ముదిరాజ్ సంఘం సభ్యులకు 50 వేల రూపాయల విలువగల సౌండ్ బాక్స్ లను అందజేసి అనంతరం హనుమాన్ ఉత్సవ కమిటీ సభ్యులకు కూడా 50 వేల విలువగల సౌండ్ బాక్స్ లను అందజేశారు ఈ సందర్భంగా నోముల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ రెడ్ల రేపాక గ్రామానికి చెందిన గుర్రం లక్ష్మారెడ్డి గ్రామానికి చేస్తున్న సేవలను కొనియాడారు అంతేకాకుండా రాబోయే రోజుల్లో గుర్రం లక్ష్మారెడ్డి రాజకీయంగా ఉన్నత పదవుల్లో కొనసాగాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిరికొండ జాహంగీర్ కందుల శ్రీను నోముల వెంకటేష్ బోదాసు బాలరాజు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చిట్టబోయిన రమేష్ చెవ్వ అశోక్ తిరుమలేష్ సంపత్ మత్స్య గిరి తదితరులు పాల్గొన్నారు.



# టియస్‌యూటియఫ్ మహా సభలను విజయవంతం చేద్దాం

## అలుగుబెల్లి నర్సిరెడ్డి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : డిసెంబర్ మాసంలో నల్లగొండ జిల్లాలో జరగబోవు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దాం. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు అధ్యక్షతన నేడు జిల్లా కేంద్రంలో ఎస్‌బిఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభల నిర్వహక ఆహ్వాన సంఘం ఏర్పాటు సమావేశంలో, శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ రాబోవు డిసెంబర్ మాసంలో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను నభూతో న భవిష్యత్తు అనే విధంగా ఘనంగా నిర్వహించాలని, నల్గొండ జిల్లా నాయకులకు కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల నిర్వహణ నల్గొండ జిల్లాకు ఇచ్చిన ఒక అవకాశంగా ఉపయోగించుకోవాలని, ఈ మహాసభల ద్వారా ప్రభుత్వ విద్యా రంగం బలోపేతానికి కృషి చేయాలని ఉపాధ్యాయ సంఘం అంటే అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులు అందరిదీ అనే భావన వచ్చే విధంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు కార్యకర్తలు భావించి ఉపాధ్యాయులందరి పక్షాన సేవా దృక్పథంతో పనిచేయాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ జంగయ్య మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయినాయని తెలియజేస్తూ, మన సంఘం పూర్వ నాయకులు ఏవిఎస్ కామ్రేడ్ రాంరెడ్డి, చెన్నుపాటి త్యాగాల వలన మన సంఘం ముందుకు వెళుతుందని వారి యొక్క ఆశయాలకు అనుగుణంగా మనం పని చేయాలని కోరుతూ, రేపు జరగబోవు రాష్ట్ర మహాసభలను వారు చూపిన మార్గంలో నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చావా రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి జిల్లాలో, రెండో మహాసభలు మహబూబ్‌నగర్ జిల్లాలో, మూడో మహాసభలు ఖమ్మం జిల్లాలో, నాలుగో మహాసభలు రాష్ట్ర కేంద్రంలో, ఐదో మహాసభలు రంగారెడ్డి జిల్లాలో విజయవంతంగా నిర్వహించుకున్నాము. రాబోవు ఆరో మహాసభలను నల్గొండ జిల్లా శాఖ విజయవంతంగా నిర్వహించాలని సంఘ ప్రతిష్ట మరింతగా పెరిగి విధంగా, నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నల్లగొండ జిల్లాలో 2009లో రాష్ట్ర మహాసభలు నిర్వహించుకున్నామని, అప్పుడు జరిగిన ఆ మహాసభల తర్వాత జిల్లాలో సంఘం యొక్క ప్రతిష్ట పెరిగి సంఘం బలోపేతం అయిందని, అదేవిధంగా జిల్లాల విభజన తర్వాత అన్ని జిల్లాలలో రాష్ట్రంలో సంఘం బలపడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి గారు రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, నాగమణి, సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి, తుమ్మల వీరారెడ్డి, కృష్ణమూర్తి, బంగారయ్య, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనిల్ కుమార్ సోంబాబు ముక్కెర్ల యాదయ్య, దామోదర్, జెవివి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, టాప్రా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంజిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొనినారు.

# కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : దేశంలో కార్పొరేట్ శక్తులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊడిగం చేస్తు పేదలను విస్మరిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం రాత్రి 20,21,4,5, వార్డుల సిపిఎం శాఖా మహాసభలు పెద్ద బండలో జరిగాయి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో



అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలక సంవత్సరానికి 12,000 రూపాయల ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని వారు విమర్శించారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైంది 60 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని గ్రామాల్లో పట్టణాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామాల్లో పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు. మహాసభ ప్రారంభానికి ముందు సిపిఎం అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి మాజీ ముఖ్యమంత్రి బుద్దాదేవ్ భట్టాచార్య, సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు పెన్నా అనంతరామ శర్మ రాసమల్ల రామచంద్రం తదితర అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది. ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండి సలీం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ పాల్గొన్నారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శులుగా 20వ వార్డు పాక లింగయ్య, 21వ వార్డు సలివొజు సైదాచారి, సహాయ కార్యదర్శి శివ, మహిళా శాఖ కార్యదర్శి ఆకిటి లింగమ్మ, 4వ వార్డు శాఖ కార్యదర్శి కోట సైదులు, 5వ వార్డు శాఖ కార్యదర్శి భూతం అరుణకుమారిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో శాఖ సభ్యులు అన్న బీమోజు పద్మ, పాక దేవి, నోముల యాదయ్య, సాజిద్ అలీ, బోయపల్లి చంద్రమ్మ, మన్నె శంకర్, మారయ్య, పాక మల్లయ్య, చంద్రమణి, కోట సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్లను సన్మానించిన చైర్మన్



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మాల్ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమిస్తూ ఈటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిన విషయం తెలిసిందే. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చింతపల్లి మండలం వింజమూరుకు చెందిన దొంతం అలివేలు సంజీవరెడ్డి గురువారం మార్కెట్ యార్డులో డైరెక్టర్లకు సన్మానం నిర్వహించారు. మర్రిగూడ మండలంలో రాంరెడ్డిపల్లికి చెందిన వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్‌కి తమ్మడపల్లికి చెందిన మేకల జగన్ రెడ్డికి, యరగండ్లపల్లి గ్రామానికి చెందిన జమ్ముల వెంకటేష్ గౌడ్‌కి, కొట్టాలకు చెందిన గంట మల్లేష్ కు ఘనంగా సన్మానం చేశారు. కాగా ఈనెల ఏడో తారీఖున మాల్ మార్కెట్ యార్డులో చైర్మన్, వైస్ చైర్మన్‌తో సహా పాలకవర్గ సభ్యులు అధికారికంగా కొలువు తీరనున్నారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్, తుమ్మల హాజరయ్యే అవకాశం ఉంది.

# జిల్లా ఫస్ట్ ర్యాంకర్‌కు అభినందనలు

నడిగూడెం, మేజర్ న్యూస్ ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ స్కూల్ అసిస్టెంట్ సోషల్ సబ్జెక్టులో సూర్యాపేట జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించిన నడిగూడెం మండలం, శ్రీరంగాపురం గ్రామానికి చెందిన కందిమళ్ళ రవి కి జిల్లా స్దాయిలో మెదటి ర్యాంకు సాధించటం శ్రీరంగపురం గ్రామానికి అభినందనీయం.అందుకు గాను కందిమళ్ల రవి నీ స్నేహితులు అంత కలసి సన్మానించడం జరిగింది .. గ్రామంలో ఉద్యోగం రావటం వలన పలువురు హర్షం వ్యక్తం చేసారు.

# రూ.100 కొట్టు పొట్టేలు పట్టు...!

### – గ్రామాల్లో వినూత్న ఆఫర్లు
### – నిర్వాహకుల పై పోలీసులు దృష్టి




శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : దసరా, దీపావళి, సంక్రాంతి, రంజాన్ లాంటి పెద్ద పండుగలు వచ్చేవేళ షాపింగ్ మాల్స్, జ్యువలరీస్ షాప్స్ కస్టమర్లకు ఆఫర్స్ ప్రకటిస్తూనే ఉంటాయి. రెండు చీరలు ఉంటే ఒక చీర ఉచితం, తులం బంగారం కొంటే వెండి కైన్ ఉచితం అని ప్రకటిస్తారు. నలగొండ జిల్లాలోని పలు ప్రాంతాల్లో లక్కీ డ్రా పేరుతో విచిత్రమైన దసరా ఆఫర్లు కొనసాగుతున్నాయి. జిల్లాలోని శాలిగౌరారం, చిట్యాల, మర్రిగూడెం, చండూర్ మండల్లో దసరా బంపర్ ఆఫర్ పేరుతో కొంత మంది యువకులు మద్యం, మాంసంతో కూడిన సరికొత్త స్కీంలను ప్రారంభించారు. చండూరు పట్టణంతో పాటు శాలిగౌరారం మండలంలోని పెర్క కొండారం, తుడిమిడి గ్రామంలో రూ.200 కొట్టు...పొట్టేలు పట్టు అంటూ వాట్సప్ గ్రూప్ లో ప్రచారానికి తెరలేపారు. ఈ స్కీంలో రూ.200 చెల్లించి కూపన్ తీసుకుంటే డ్రాలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా పొట్టేలు, రెండవ బహుమతి రెండు బ్లాక్ అండ్ వైట్ ఫుల్ బాటిల్స్, మూడో బహుమతిగా కాటన్ బీర్లు, నాల్గవ బహుమతి 2 నాటుకోడి పుంజులు, ఐదవ బహుమతిగా ఒక రెడ్ లేబుల్ ఫుల్ బాటిల్ ఇచ్చేటట్లు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. జిల్లాలో దుమ్ము రేపుతున్న ఈ ఆఫర్ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలకు విస్తరించింది. మాయ లేదు... మోసం లేదు... పూర్తిగాలక్ అంటూ... లక్కీ డ్రాలో మీరే గెలుచుకుంటారు. అంటూ పెద్ద ఎత్తున గ్రామాలలో దసరా ఆఫర్లు కొనసాగుతున్నాయి. పోతే 100 వస్తే అంతకు మించిన విలువైనవి వస్తాయి అంటూ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. దసరా పండుగను కూడా సొమ్ము చేసుకుంటున్న సదరు లక్కీ డ్రా నిర్వాహకులపై పోలీసులు దృష్టి సాదించారు. ఇప్పటికే శాలిగౌరారం, చండూరు మర్రిగూడ పోలీసులు నిర్వాహకులను పోలీస్ స్టేషన్లకు పిలిపించి హెచ్చరించి నోటీసులు ఇస్తున్నారు. స్కీంలను నిలిపియకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసున్నతాధికారులు చెబుతున్నారు.

# కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

*నల్గొండ జిల్లా బ్యూరో*



కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వ హించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం, కట్టంగూర్ మండలం, రామచంద్రాపురం గ్రామంలో ప్రారంభించిన కుటుంబ డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. సర్వే బృందాలకు ఇచ్చిన డేటాను ఆయన పరిశీలించి డేటాలో ఉన్న అన్ని కాలమ్స్‌ను నింపాలని, ముఖ్యంగా వయస్సు విషయంలో ఆధార్ కార్డు ఆధారంగా ఇప్పటి వయసును రాయాలని బృందాలకు సూచించారు. కుటుంబ సభ్యులు కొరినప్పుడు మాత్రమే వేరువేరుగా వివరాలు నింపాలని సూచించారు. కాగా రామచంద్రపురంలో 217 కుటుంబాలు ఉండగా, 2 సర్వే బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఒక బృందానికి తహసిల్దార్, మరో బృందానికి ఎంపీడీవోలు నాయకత్వం వహిస్తున్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కట్టంగూరు తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధరణి, ఆదాయ, కుల ధ్రువపత్రాల జారీ, తదితర అంశాలపై తహసిల్దార్, సిబ్బందితో సమీక్షించారు. తహసిల్దార్ కార్యాలయ పరిసరాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. సంవత్సరానికి మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నారు. ధరణిలో మొత్తం 850 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, ఇప్పటివరకు 800 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, తహసిల్దార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ పనుల నిమిత్తం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, ఎంపీడీవో జ్ఞానేశ్వర్ తదితరులు ఉన్నారు.

# రోటరీ క్లబ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### భువనగిరి డిసిపి ఎం.రాజేష్ చంద్ర



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి రోటరీ క్లబ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి డిప్యూటీ పోలీస్ కమిషనర్ ఎం.రాజేష్ చంద్ర సూచించారు. గురువారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో ప్రత్యేకంగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ గైనకాలజీ ఆంకాలజీ దంత పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 209 మందికి వివిధ రకాల రుక్మతుల వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిదులు భువనగిరి డిప్యూటీ పోలీస్ కమిషనర్ ఎం.రాజేష్ చంద్రజిల్లా విద్యుత్ శాఖ అధికారి సుధీర్ కుమార్ జిల్లా పరిషత్ సీఈవో ఎన్.శోభరాణి, డిఆర్డిఓ కే.నాగిరెడ్డి, కరిపె నర్సింగరావు అధ్యక్షులు ముఖ్య అతిధులు మాట్లాడుతూ రోటరీ చేస్తున్న సేవలను కొనియాడారు. పరిసరాల ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. వైద్య పరీక్షలను రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించారు. క్యాన్సరు మొదటి దశలో20% రెండోవ దశలో 50% మూడో దశలో80% బయటపడితే బ్రతికే ఛాన్సులు తక్కువ అని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, ప్రోగ్రాం డైరెక్టర్ బండారు శ్రీనివాసరావు, కోశాధికారి, ఇటికాల దేవేంద్ర చారి, బాల యాదవ్ పాల్గొన్నారు.

# డిజిటల్ కార్డు సర్వేలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### చండూరు ఆర్డీవో డి.సుబ్రహ్మణ్యం

### జమస్థాన్‌పల్లిలో డిజిటల్ కార్డు సర్వేను ప్రారంభించిన చండూరు ఆర్డీవో



మునుగోడు, మేజర్ న్యూస్ : డిజిటల్ కార్డు సర్వేలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని చండూరు ఆర్డీవో డి.సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం మండలంలోని జమస్తాన్ పల్లి గ్రామంలో డిజిటల్ కార్డు సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుటుంబానికి ఒకటే డిజిటల్ కార్డు ఇచ్చేందుకు నిర్ణయించిందని అందులో భాగంగా మండ లంలోని జనాభా తక్కువగా ఉన్న జమస్థాన్ పల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు పద్ధతిన ఎన్నిక చేసి సర్వే చేపట్టామన్నారు.కుటుంబ డిజిటల్ కార్డు సర్వేను సర్వే బృందాలు శ్రద్ధతో జాగ్రత్తతో నిర్వహించాలని సూచించారు. నిర్లక్ష్యం వహించకూడదని కోరా రు. ప్రస్తుతం ఉన్న ఆధార్ కార్డు ఎన్నో పథకాలకు తప్పనిసరి అయిందని ఇది ఒక వ్యక్తికి మాత్రమే ఉపయోగపడుతుందని అలా కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కుటుం బానికి ఒకటే కార్డు ఇవ్వాలని నిర్ణయించి పైలట్ ప్రాజెక్టు పద్ధతిన చిన్న గ్రామాలను ఎంపిక చేసిందన్నారు. 150 గృహాలకు ఒకే సర్వే బృందం చొప్పున గ్రామంలో రెండు సర్వే బృందాలు పర్యటించి వివరాలు సేకరిస్తుంది తెలిపారు.సర్వే చేసిన మొదటి బృందంలో తహసిల్దార్ ఎం.నరేందర్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ నేలపట్ల నరేష్, గిర్దవార్ ఏ.రామచంద్రయ్య పంచాయత్ కార్యదర్శి సరిత, కంప్యూటర్ ఆపరేటర్ ప్రశాంత్, ఫోటోగ్రాఫర్ ఎస్.శ్రీశైలం, రెండవ బృందంలో ఎంపీడీవో కే.పూజ ఆధ్వర్యంలో మండల పంచాయతి అధికారి కే.స్వరూప రాణి, గిర్దవార్ సట్టు నాగరాజు, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, కంప్యూటర్ ఆపరేటర్ శరత్, ఫోటోగ్రాఫర్ ఏర్పుల రఘులు ఉన్నారు.

# యాదాద్రిలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రసిద్ద పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని కుటుంబ సమేతంగాదర్శించుకున్న హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. ఆలయానికి వచ్చిన సమయంలోవారికి మొదటగా ఆలయసాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికిన వేద ఆశీర్వాదం అందచేసిన ఆలయ అర్చకులు, ఆలయంలో సువర్ణ పుష్పార్చనపూజల్లో పాల్గొన్నారు. దర్శనం అనంతరం స్వామివారి లడ్డు ప్రసాదం అందచేసిన ఆలయ అధికారులు.

# ఫ్యామిలీ డిజిటల్ సర్వేను ప్రారంభించిన అదనపు కలెక్టర్



కోదాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ సర్వేను జిల్లా అదనపు కలెక్టర్ లత గురువారం కోదాడలోని 30వ వార్డులో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వార్డులో ఐదు బృందాలు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించాలని ఫ్యామిలీ కార్డుపై ప్రజలకు ఆహ్వానం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌తో పాటు మున్సిపల్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. అనంతరం అనంతగిరి మండల కేంద్రంలో ఉన్న తాసిల్దార్ కార్యాలయంలో డిజిటల్ సర్వే పై అధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో పలు ఇళ్లకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తాసిల్దార్‌తో పాటు పరువు అధికారులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్‌కు బారాస నాయకుల వినతి

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీనగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక వసతులు కల్పించి, లబ్ధిదారులకు కేటాయించాలని కోదాడ పట్టణ బాలాస అధ్యక్షుడు ఎస్.కె.నయిం ఆధ్వర్యంలో గురువారం కోదాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయంకు వచ్చిన సూర్యాపేట జిల్లా డిప్యూటీ కలెక్టర్ కలిసి వింత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కర్ల సుందర్ బాబు, తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షుడు ఎం.డీ.మజహార్, షేక్ అబ్బు, బచ్చులకూరి నాగరాజు, కర్ల నర్సయ్య, గొర్రె రాజేష్, చలిగంటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

